జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 16 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 6

## 132 మంది నూతన టీచర్లకు
# ఆప్షన్స్ ద్వారా పోస్టింగ్స్

:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

నూతన టీచర్లకు పోస్టింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్..



2లో...




## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీకి...
# మోక్షం ఎప్పుడో...?

◆ జమ్మికుంట, ప్రజాజ్యోతి

- 80 ఏండ్ల చరిత్ర గల వ్యవసాయ మార్కెట్
- ఉత్తర తెలంగాణలో రెండవ పెద్ద మార్కెట్
- నిరుపయోగం లో గిడ్డంగులు
- 2సంవత్సరాలు గా మార్కెట్ కమిటీ ఊసే లేదు
- సగం నిర్మాణం లో ఆగిన ప్రధాన కార్యాలయం భవనం
- 65లక్షల వ్యయం తో భూమి పూజ చేసిన నాటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి
- ప్రైవేట్ దళారుల కబంధహస్తాలలో మార్కెట్ ధరలు
- గిట్టుబాటు ధర లేక రైతులకు నష్టం
- అవాంఛనీయ కార్యకలాపాలకు అడ్డాగా వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం
- మార్కెట్ కమిటీ చైర్మన్ నియోజకవర్గంలో అతిపెద్ద నామినేటెడ్ పదవి
- మొదటిసారి ఎస్సీ సామాజిక వర్గానికి కలిసి వచ్చిన రిజర్వేషన్

2లో..

ఉత్తర తెలంగాణ లో వరంగల్ వ్యవసాయ మార్కెట్ తరువాత అత్యంత ప్రాధాన్యత గల,పెద్ద వ్యవసాయ మార్కెట్ హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణంలో వ్యవసాయ మార్కెట్ ను 1944 అక్టోబర్ 6న ప్రారంభించారు.. 80 సంవత్సరాలు విశిష్ట చరిత్ర గల వ్యవసాయ మార్కెట్ కి గత రెండు సంవత్సరాలుగా పాలకమండలి కి మోక్షం మాత్రం లభించడం లేదు.. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పై ఆధారపడి వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా పత్తి ని అమ్ముకునే రైతులు మాత్రం పాలకమండలి లేక గిట్టుబాటు ధర లభించగా నానా అవస్థలు పడుతున్నారు...

## రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదు

ముఖ్యమంత్రికి కోపం ఉంటే మా మీదే చూపించాలి ప్రజల మీద కాదు

పథకం మార్చిన పరవాలేదు కేసీఆర్ కిట్, కంటి వెలుగు అమలు చేయండి

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



*హుజురాబాద్, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి*

వివిధ ప్రాంతాల నుంచి చికిత్స కోసం నిత్యం వందలమంది ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదని మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ అనంతరం. డాక్టర్లు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. గర్భిణీల పట్ల సోమవారం డాక్టర్లు డెలివరీ నిర్వహించకుండా ఆలస్యం చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. పేదల ఆరోగ్యం కోసమే ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ ఉంటుందని, ఒక్క రోగి కూడా

మిగతా 2 లో...



## ఆర్థిక ఇబ్బందులు ఉన్న..
# ప్రజా సంక్షేమాభివృద్ధి కొనసాగింపు..

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

డిజిటల్ కార్డుల ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపు..

గౌడ కులస్తులకు ఉపాధి కల్పన కోసం ఈత చెట్ల పెంపకానికి చర్యలు..

.ఐ.డి.ఓ.సి. లో నిర్వహించిన కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వం విప్

*సిరిసిల్ల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి*

గత ప్రభుత్వాలు పాటించిన ఆర్థిక విధానాల వల్ల ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో నిర్వహించిన కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. నేడు 200 మంది గీత కార్మికులకు సిరిసిల్ల నియోజకవర్గంలో కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గీత కార్మికులు ఈత చెట్లు,తాడి చెట్లు ఎక్కి ప్రమాదాల వల్ల వైకల్యం పొందడం, ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, దీనిని నివారించేందుకు సాంకేతికంగా ఒక కిట్ ను తయారు చేసి, దానికి కాటమయ్య రక్షణ కిట్టు పేరుతో



మిగతా 2 లో...

# 132 మంది నూతన టీచర్లకు ఆప్షన్స్ ద్వారా పోస్టింగ్స్



**సిరిసిల్ల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి**

జిల్లాలోని డీఎస్సీ పరీక్షద్వారా ఎంపికైన 132మంది నూతన టీచర్లకు జిల్లాలో ఖాళీగా గల పోస్టులకు ఆప్షన్స్ ద్వారా కేటాయిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతన టీచర్లకు పోస్టింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ. డీఎస్సీ పరీక్షద్వారా నూతనంగా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, వ్యాయామ ఉపాధ్యాయులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అక్టోబర్ 9న నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఎంపికైన 132 మంది నూతన టీచర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ కేటాయించడం జరుగుతుందని, వీరు అక్టోబర్ 16న కేటాయించబడిన పాఠశాలలో జాయిన్ కావాల్సిందిగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ , సంబంధిత అధికారులు, నూతన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదు



(మొదటి పేజీ తరువాయి... )

ఆస్పత్రిలో ఇబ్బంది పడకూడదని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు ప్రభుత్వాసుపత్రి లో వైద్యం పూర్తిస్థాయిలో అందేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ స్థాయిలో చికిత్స అందడం లేదని అన్నారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే దున్నపోతుపై వర్షం పడినట్లుగా ఉందన్నారు. కెసిఆర్ హయాంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు 200లకు పైగా డెలివరీలు జరిగేవని. ప్రస్తుతం ఆ స్థాయి గణనీయంగా పడిపోయింది అన్నారు. గత రెండు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రి పై ఒత్తిడి తీసుకురావడంతో డెలివరీల సంఖ్య వందకు పెరిగాయని. భవిష్యత్తులో వీటిని 200 పెంచాలని డాక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం ఉంటే కెసిఆర్, బీఆర్ఎస్ నాయకుల మీద తీర్చుకోవాలి తప్పా.. పేద ప్రజల పైన కాదన్నారు. హుజురాబాద్, జమ్మికుంట ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతగా ఉందని వెంటనే పూర్తి స్థాయిలో సిబ్బందిని నింపాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గైనకాలజిస్ట్ తో పాటు అనస్తీష్టును వెంటనే కేటాయించాలని, అలాగే జమ్మికుంటకు కూడా గైనకాలజిస్టు నియమించాన్నారు. గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ తో పాటు డెలివరీ అయిన తర్వాత కెసిఆర్ కిట్ ని కూడా అందించాలన్నారు. కెసిఆర్ కిట్ కి పేరును మార్చిన పరవాలేదని, గర్భిణీ స్త్రీలకు గతంలో మాదిరిగానే ఆడపిల్ల పుడితే 13 వేలు మగ బిడ్డ పుడితే 12 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా తిరిగి చేపట్టాలన్నారు. డాక్టర్లపై తమకు గౌరవం ఉందని ఆ గౌరవాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఎమ్మెల్యే వెంట అడిషనల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ చందూలాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారెడ్డి, ఆర్ఎంఓ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీకి మోక్షం ఎప్పుడో...?

**జమ్మికుంట, అక్టోబర్15, ప్రజా జ్యోతి**





ఉన్నత శ్రేణి కార్యదర్శి పరిపాలనలోనే మార్కెట్ కార్యకలాపాలు కొనసాగుతున్న... మార్కెట్లో పత్తి కొనే ప్రైవేట్ అర్థిదారులు తమకు నచ్చిన రేటు తో కొనుగోలు చేయడానికి సిండికేట్ గా మారి రైతుల వద్ద తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు.. పాలకమండలి ఉంటే రైతులకు న్యాయం చేసే విధంగా మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు రైతుల పక్షాన నిలుస్తారని రైతులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు..అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకృష్ణ రావు పాలకమండలి గడువు అక్టోబర్ 2022 లో పూర్తి అయింది.. అయినప్పటికీ సాధారణ అసెంబ్లీ ఎన్నికలు సమీపించడంతో మార్కెట్ కమిటీ ఏర్పాటు చేస్తే ఆశావాహులకు పదవి దక్కినట్లయితే నియోజకవర్గంలో పట్టు కోల్పోయి ఎన్నికల్లో ఓడిపోయే అవకాశం ఉందని భావించిన బిఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీ ని ఎన్నికల తరువాత అని నిలిపివేశారు... కాగా గత డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేస్తూ వస్తున్నప్పటికీ నియోజకవర్గంలో అతిపెద్ద నామినేటెడ్ పదవి కాబట్టి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకమండలిని ఎంపిక చేయడంలో నాయకులు తర్జన భర్జన పడుతున్నారు.. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చరిత్రలోనే మొట్టమొదటి సారి ఎస్సీ సామాజిక వర్గానికి రావడంతో ఆశావాహుల సంఖ్య ఎక్కువగా పెరగడంతో ఎవరికి ఇచ్చిన భవిష్యత్ లో క్యాడర్ కొంత పార్టీకి దూరమవుతారేమో అని భయంతో మార్కెట్ కమిటీని ఎంపిక చేయడం లో జాప్యం చేస్తున్నారు.. ఆశావాహులు మాత్రం మాకే చైర్మన్ పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ ఆశావాహుల అందరిని ఒకే తాటిపైకి తీసుకువచ్చి వారిని బుజ్జగించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తన శాయశక్తుల కృషి చేస్తున్నారు..ఏది ఏమైనప్పటికి జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లూరి స్వప్న – సదానందంకి మార్కెట్ చైర్మన్ పదవి వరించనున్నదని సమాచారం అయిన కార్యరూపంలోకి రావడానికి మోక్షం ఎప్పుడూ కలుగుతుందో వేచి చూడాల్సిందే....

## సగంలోనే ఆగిన ప్రధాన కార్యాలయ నిర్మాణం

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయం పాత మార్కెట్ ప్రాంగణంలో 1950లో నిర్మించగా ప్రస్తుతం అది శిథిలావస్థలో ఉందని నాటి ఎమ్మెల్సీ నేటి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 2022 అక్టోబర్ 19న భూమి పూజ చేసి 65 లక్షల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించడానికి శంకుస్థాపన చేశారు.. మార్కెట్ కమిటీ పాలకమండలి పదవి కాలం గడువు ముగిస్తుందని భావించి హుటా హుటీనా శంకుస్థాపన చేసి ప్రారంభించిన ప్రధాన కార్యాలయం 2సంవత్సరాలు గడిచే సరికి కేవలం స్లాబ్ లెవల్ లో నిర్మాణం ఆగిపోయింది.. మార్కెట్ పాలకమండలి లేకపోవడంతో కార్యాలయ నిర్మాణాన్ని తనిఖీ చేసేవారు కాంట్రాక్టర్ ని అడిగే వారు లేక నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది నూతన పాలకమండలి వస్తేనే నిర్మాణం పనులు ముందుకు సాగుతాయని పలువురు భావిస్తున్నారు..

## ప్రైవేట్ కొనుగోలు దారులు చెప్పిందే మార్కెట్ ధర

వ్యవసాయ మార్కెట్ కి పాలకమండలి లేకపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి రైతుకు చివరకు చేతికొచ్చిన పంటను అమ్ముకోవడానికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు.రైతుల పక్షాన గిట్టుబాటు ధర కోసం మాట్లాడే వారు లేక ప్రైవేట్ కొనుగోలుదారులు సిండికేట్ గా మారి మార్కెట్ కి వచ్చే పత్తి ధరను దళారులు అనుకున్న స్థాయి మేరకే పెంచి అక్కడికే ఆపివేయడం జరుగుతుంది.2 సంవత్సరాల క్రితం పాలకమండలి ఉన్న సమయంలో పత్తి క్వింటాల్ ధర 14వేల పైన అమ్మకాలు జరగగా ప్రస్తుతం పాత పత్తి 7వేల పైన కొత్త పత్తి 6వేల పైన కొనుగోలు జరుగుతూ రైతుల నడ్డి విరిసే విధంగా ప్రవేట్ కొనుగోలు దారులు వ్యవహరిస్తున్నారు.. పాలకమండలి వస్తే నైనా రైతులకు న్యాయం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులు ఎదురుచూస్తున్నారు..

## అవాంఛనీయ కార్యకలాపాలకు అడ్డాగా వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యకలాపాలు ఒకప్పుడు పత్తి అమ్మకాలతో, ధాన్యం కొనుగోలు అమ్మకాలతో నిత్యం కళకళలాడు తుండేది.. ఇప్పుడు మార్కెట్ కార్యకలాపాలు సక్రమంగా కొనసాగపోవడంతో ప్రతి నిత్యం మార్కెట్ ప్రాంగణంలో ఉదయం నుండి మొదలుకుంటే రాత్రి వేళల్లో ఎన్నో అవాంఛనీయ కార్యకలాపాలకు అడ్డగా మారుతుంది.. ఉమ్మడి మండలంలో ఏ పంచాయతీ జరిగిన వాటి పరిష్కారానికి అడ్డాగా పాత మార్కెట్ లేదా కొత్త మార్కెట్ కి వెళ్లి పంచాయితీ పెద్దలు పంచాయితీ లు ప రిష రిస్తున్నారు. . వీటితోపాటు మందుబాబులకు మద్యం తాగడానికి అడ్డాలుగా మారుతుంది..మరికొందరికి చీకటి కార్యకలాపాలు కొనసాగించడానికి అనుకూలంగా ఉంటుంది.. వీటన్నింటినీ నియంత్రించాలంటే వ్యవసాయ మార్కెట్ కమిటీని సత్వరమే ఏర్పాటు చేసి మార్కెట్ కార్యకలాపాలు నిరంతరం కొనసాగే విధంగా ప్రభుత్వ అధికారులు, నాయకులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతుల ముక్తకంఠంతో కోరుతున్నారు....

# ప్రజా సంక్షేమాభివృద్ధి కొనసాగింపు..

(మొదటి పేజీ తరువాయి... )

పంపిణీ చేస్తున్నామని అన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల, వేములవాడ లో పర్యటించాల్సి ఉందని, ఢిల్లీలో వచ్చిన కార్యక్రమం వల్ల అప్పుడు సీఎం రావడం కుదరలేదని, వచ్చే నెలలో సీఎం రేవంత్ మన జిల్లాకు పర్యటించే అవకాశం ఉందని అన్నారు.గ్రామాలు కుల వృత్తులతో అభివృద్ధి సాధించాయని, గతంలో కూడా అనేక పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలను తాము అమలు చేశామని అన్నారు. బియ్యం పంపిణీ నుంచి ఉచిత విద్యుత్తు, ఫీజు రియంబర్స్మెంట్, 108 వాహనాలు, ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి ఆర్థికంగా రాష్ట్ర చాలా దెబ్బతిందని, ప్రతి నెలా వచ్చే 18 వేల కోట్ల ఆదాయంలో 6 వేల కోట్ల అప్పుల వడ్డీలకే ఖర్చు అవుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం అంశంలో వెనుకాడటం లేదని అన్నారు. ఆర్థిక లీకేజీలను, ఆడంబరాలను అరికడుతూ ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామని అన్నారు.గీత కార్మికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ భూములలో సామూహికంగా పెద్ద ఎత్తున ఈత చెట్లు పెంచే అవకాశాలను పరిశీలించి ఆ దిశగా చర్యలు చేపడతామని ప్రభుత్వ విప్ తెలిపారు. కాలువలకు ఇరు వైపులా ఈత చెట్లు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఈత, తాటి చెట్లను పెంచాలని అన్నారు.

## జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్

మాట్లాడుతూ, ప్రభుత్వం అందించిన కాటమయ్య రక్షక కవచ కిట్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషమని అన్నారు. గతంలో అనేక ప్రమాదా లు జరిగేవని, వాటిని నివారించేందుకు ప్రభుత్వం సేఫ్టీ పరికరాలను అందించడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి గీత కార్మికుడికి రక్షక కిట్ లు చేరాలని, దీనిని వారు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.



## సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రాణి

మాట్లాడుతూ, తన చిన్నతనంలో తాటి చెట్టు పై నుంచి గీత కార్మికుడు ప్రమాదానికి గురై మరణించడం గమనించానని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా ప్రభుత్వం భావించి అందిస్తున్న కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ చేస్తుందని దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు.

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గాలలో 200మంది ఎంపిక చేసిన లబ్ధిదారులకు రక్షక కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ రక్షక కిట్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, దీని వినియోగం పై కార్మికులకు శిక్షణ సైతం అందించామని, దీనిని కార్మికులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ప్రమాదాల నుంచి రక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, బీ.సి సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, అబ్కారీ శాఖ అధికారి పంచాక్షరీ, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తా

### ప్రైవేటు, ప్రభుత్వ నిరుద్యోగులకు బాసటగా నిలుస్తా

### ఫీజుల్లో రాయితీ కల్పించా..

### ఎంతో మందికి ఉచిత విద్య, వసతి అందించాహుజురాబాద్ లో వాకర్స్ తో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి



*హుజురాబాద్, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి*

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారంహుజురాబాద్ పట్టణ కేంద్రంలో వాకర్స్ తో సమావేశమై... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. నిరుద్యోగులకు బాసటగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకనై పోరాడుతానని అన్నారు. 34 యేండ్లలో ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పించామని.. చాలా మందికి ఉచిత విద్యతో పాటు వసతి కల్పించామని వారంతా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు విదేశాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. కొంత మంది తనపై చేస్తున్న దుష్ప్రచారం కేవలం రాజకీయ విమర్శలే అని కొట్టి పారేశారు. విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములుకావాలనేఉద్దేశంతోనే తాను శాసన మండలి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని. తనను ఆశీర్వదించి గెలిపిస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ.. యువతకు ఉపాధి మార్గాలు చూపడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. విలువలతో కూడిన విద్యను అందించాలనే తపనతో పెద్దల సభలోకి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నానని... ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలు తీర్చడంతో పాటు వృత్తి నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పట్టభద్రులంతా తనను గెలిపిస్తే చట్టాల రూపకల్పనతోపాటు, నిరుద్యోగ సమస్య నిర్మూలన ఎజెండాగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, వాకర్స్ శ్రీధర్ రెడ్డి, ఉమశంకర్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంప్



*సుల్తానాబాద్, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి*

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు, దాదాపు 50 మంది పారిశుద్ధ్య కార్మికులకు రక్త పరీక్షలు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉదయ శ్రీజ సింధుజ హెచ్ఈవో ఎండి అనీషోదీన్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు కడుపు కొట్టిన దుండగులు



*హుజురాబాద్, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

గుర్తు తెలియని వ్యక్తులు ఓ రైతు వరి పంటలో గడ్డి మందు కొట్టి పంటను నాశనం చేసిన సంఘటన హుజురాబాద్ మండల పరిధిలోని కందుగుల గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన ఎండి. కరీం అనే రైతు తనకున్న 11 గుంటల భూమిలో వరి సాగు చేస్తున్నాడు.పంట చేతికివచ్చే సమయానికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వరి పంటలో గడ్డి మందు కొట్టారు. దీంతో పంట మొత్తం నాశనం అయిపోయింది.పంటను చూసేందుకు వ్యవసాయ భూమి వద్దకు వెళ్లిన ఎండి.కరీం పంట ఎండిపోవడాన్ని గమనించాడు. ఎవరో కావాలని తన పంటను గడ్డి మందు కొట్టి పాడు చేశారని ఆయన ఆరోపించాడు. సుమారు 30 వేల వరకు తనకు పంట నష్టం వాటిల్లినట్లు చెప్పారు. తాను గత 60 సంవత్సరాల నుంచి భూమిని కాస్తూచేస్తూ జీవిస్తున్నానని అన్నాడు. తమ సమీప బంధువైన ఫాతిమా అనే మహిళ తన భూమిని నకిలీ డాక్యుమెంట్ లతో పట్టా చేసుకుందని ఆరోపించాడు. దీనిపై పలుమార్లు గ్రామంలో పంచాయతీ జరిగినట్లు చెప్పారు. ఫాతిమాకు ఆ భూమి వర్తించదని కరీంకి వర్తిస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నట్లు,దీంతో చేసేదేమీ లేక అట్టి భూమినీ అమరేందర్ అనే న్యాయవాదికి పట్టా చేసిందని వాపోయాడు.న్యాయవాది అమరేందర్ రెడ్డి తన పంటకు గడ్డి మందు కొట్టి నాశనం చేసినట్లు రోదించాడు. తనకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలంటూ హుజురాబాద్ పోలీసులను ఆశ్రయించాడు. దెబ్బతిన్న పంటను పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నిరవధిక బంద్ లో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు

### ఫీజు రీయింబర్స్ మెంట్ రాక అవస్థలు

### టోకన్స్ పడి నెలలు గడుస్తున్నా అందని డబ్బులు

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా స్పందన కరువు






*జమ్మికుంట, అక్టోబర్15, ప్రజా జ్యోతి*

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే విద్యారంగానికి పెద్దపీట వేస్తామంటూ హామీ నిచ్చిన కాంగ్రెస్, ఆ దిశగా చర్యలు తీసుకోకపోగా.. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపులపై నిర్లక్ష్యం చూపుతున్నది... ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యజమాన్యాల సంఘం నిరవధిక బంద్ కు పిలుపునివ్వగా జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల, చాణిక్య డిగ్రీ పీజీ కళాశాల నిరవధిక బంద్ పాటిస్తున్నట్లు కళాశాలల కరస్పాండెంట్లు ముష్క వీర రాజు, దబ్బేట విజయ-రవీందర్ తెలిపారు..ఈ సందర్భంగా కళాశాలల కరస్పాండెంట్లు ముష్క వీరరాజు, కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ మాట్లాడుతూ రెండున్నర ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేసే వరకు కళాశాలల బంద్ కొనసాగిస్తామని అన్నారు..గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ప్రవేశ పెట్టారని, బిఆర్ఎస్ ప్రభుత్వం గత 3సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పట్టినించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపు కు టోకెన్ నెంబర్ విడుదల చేసి నెలలు గడుస్తున్న బ్యాంకులో జమ కావడం లేదన్నారు..తెలంగాణలో చాలా వరకు డిగ్రీ పిజి కళాశాలలు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్ పైన మాత్రమే కళాశాలల నిర్వహణ, విద్యాబోధన జరుగుతుందని కానీ గత మూడు సంవత్సరాలుగా కళాశాలలకు రావాల్సిన పీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడం వలన ప్రైవేటు కళాశాల భవనాల అద్దె కట్టలేక,అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక,ఇతర ఖర్చులు చెల్లించడానికి డబ్బులు లేక కళాశాలలు మూతపడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు...తెలంగాణ ప్రభుత్వం సామాన్య,మధ్యతరగతి విద్యార్థులకు కావలసిన ఉచిత విద్య పై దృష్టి సారించి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చాణక్య కళశాల డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ సర్దన కుమారస్వామి,అంజిబాబు,రమేష్,సాగర్,మధుకర్,తహెరా,కరుణ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

*జగిత్యాల్ అక్టోబర్15, ప్రజా జ్యోతి:*



జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా తయారు చేశారు. మహిళలు ఆడపడుచులు నూతన వస్త్రాలను ధరించి గౌరమ్మను తయారుచేసి స్రవంతి తులసి వసంత సరిత వీసా లాస్య రాజగంగు నీరజ మురాలిని వరలక్ష్మి హేమలత శరణ్య విజయలక్ష్మి రజిత అశ్విత ఆద్యశ్రీ దేవాన్ష్ సుజన స్వాతి కోడలు బతుకమ్మను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి ప్రధాన కూడలిలో వద్ద పాటలు పాడుతూ కోలాటంతో డ్యాన్సులు చేశారు. చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేసి వారు తయారు చేసిన సత్తిపిండి, పిండివంటలను ఒకరినొకరు తినిపించుకున్నారు. ఆడపడుచులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చైర్మన్ కేడం లింగమూర్తిని సన్మానించిన గుంటి ఎల్లయ్య

### శాలువాలు కప్పి శుభాకాంక్షలు..



*చిగురుమామిడి, అక్టోబర్15, ప్రజా జ్యోతి*

సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నియామకం అయిన హుస్నాబాద్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,పిసిసి కార్యవర్గ సభ్యులు కేడం లింగమూర్తిని చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి ఎల్లయ్య మంగళవారం హుస్నాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి ఎల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం హుస్నాబాద్ నియోజకవర్గంలో అహర్నిశలు కృషి చేసిన కేడం లింగమూర్తిని గుర్తించి సిద్దిపేట జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ గా నియమించడం పట్ల రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎల్లయ్య ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడి,క్రమశిక్షణతో పని చేసిన కార్యకర్తలకు,నాయకులకు గుర్తింపు ఉంటుందని ఎల్లయ్య పేర్కొన్నారు.కేడం లింగమూర్తితో పాటు పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ ను,ఎండి హసన్ ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినట్లు ఎల్లయ్య చెప్పారు.

# అంత్యక్రియలు ను అడ్డుకున్న పట్టా భూముల యజమానులు

**●రెవిన్యూ, పోలీసుల జోక్యంతో పూర్తయిన దహన సంస్కారాలు**





జమ్మికుంట, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి

ఒక వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందగా దహన సంస్కారాల కోసం వెళ్తున్న ఓ మృతదేహాన్ని తమ పట్టా భూముల మీదుగా తీసుకెళ్లారదని కొందరు వ్యక్తులు అడ్డుకున్న సంఘటన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల తెలిపిన వివరాల మేరకు రామన్నపల్లి గ్రామానికి చెందిన సంపంగి సమ్మయ్య(52) అనే వ్యక్తి అనారోగ్యంతో కొన్నిరోజులుగా బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. సమ్మయ్య శవానికి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించేందుకు స్మశాన వాటికకు తీసుకెళ్తున్న క్రమంలో నలుగురు వ్యక్తులు అడ్డుపడి తమ పంట పొలాల ద్వారా శవాన్ని తీసుకు వెళ్ళకూడదు అంటూ అడ్డుపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ వెంటనే తహసీల్దార్ కు, పోలీసులకు సమాచారం అందించాడు. స్పందించిన పోలీసులు స్మశాన వాటిక స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీసి, పట్టణ సీఐ వరగంటి రవికి సమాచారం చేరవేశారు. అడ్డుపడ్డ నలుగురు వ్యక్తులతో జమ్మికుంట తహశీల్దార్ మాట్లాడుతమని, బుధవారం మోకా వద్దకు వచ్చి స్థల పరిశీలన చేసి విచారణ చేపడతానని చెప్పడంతో సమ్మయ్య అంత్యక్రియలు సజావుగా సాగాయి.

# నేవీ రాడార్ సిగ్నల్ సిస్టంతో పర్యావరణానికి నష్టం

**జేడీఎస్ నేత వాసు వద్లూరి**

జమ్మికుంట, అక్టోబర్ 15 ప్రజా జ్యోతి



వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో 2900 ఎకరాల అటవీ భూమిని నావికాదళ అధికారులకు నేవి రాడార్ సిగ్నల్ సిస్టం కోసం రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని జనతా దళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్లూరి అన్నారు. జమ్మికుంట మండల కేంద్రంలో మంగళవారం వాసు మాట్లాడుతూ, పర్యావరణహితం కోసం పాటుపడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికారాబాద్ జిల్లాలోని దామగుండం అటవీ ప్రాంతాన్ని నేవీ అధికారులకు అప్పగించడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని. ఫ్రీక్వెన్సీ రాడార్ సిస్టం ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని. జంతువుల మనుగడ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అడవులను రక్షించాల్సింది పోయి పరోక్షంగా ఈ చర్య వల్ల అడవుల నరికివేతకు కారకులవుతున్నారని విమర్శించారు. దామగుండం ప్రాంతంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం పురాతనమైన సుమారు 500 సంవత్సరాల క్రితం నాటిదని గుర్తు చేశారు. ఇలాంటి ప్రాంతాల్లో అడవి కనుమరుగై రాడర్ సిస్టమ్ లకు నిలయంగా మారుతుందని. ఆ పర్యవసనం చుట్టూ 60 నుంచి 75 కిలోమీటర్ల మేర ప్రభావం చూపుతోందని పర్యావరణ విశ్లేషకులు భావిస్తున్న నేపథ్యంలో అక్కడున్న పురాతనమైన చెట్లు, జంతువులు, ఔషధ మొక్కలు, చెట్లు, నీటి వనరుల ఊట ప్రాంతాలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ఇలాంటి చర్యలకు ప్రభుత్వాలు పాటు పడితే జీవవైవిధ్యం దెబ్బతింటు భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్నారు. ఈ అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న ప్రజలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో నివాస గృహాలను నిర్మించి ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# చెరువులు, కుంటలను పరిరక్షిస్తాం

**ఆక్రమణలపై పదేళ్లుగా మౌనం దాల్చి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్న బీఆర్ఎస్**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి





తెలంగాణ మత్స్య శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ ప్రాంతంలోని చెరువుల, కుంటల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రాంతంలో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి అవుతున్నాయని, దీనివల్ల తమ ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని పలువురు మత్స్యకారులు సభలో ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గతంలో పాలించిన శాతవాహనులు, కాకతీయులు, నైజాంల కాలం నుండి తెలంగాణలో గొలుసు కట్టు చెరువులు ప్రత్యేకతను సంచరించుకున్నాయని చెప్పారు. ఇవి మనకు ప్రకృతి ప్రసాదించిన వరం అని ఎమ్మెల్యే అన్నారు. రైతులు, మత్స్యకారులు, అలాగే వీరిపై ఆధారపడి ఎంతోమంది చెరువుల వల్ల ఉపాధి పొందుతున్నారని అన్నారు. గ్రామాలలో భూగర్భ జలాలు పెంపొందించడానికి, వర్షపు నీరు, వరదలు సైతం ఊర్లలోకి రాకుండా చెరువులు లోకి వెళ్లే విధంగా పూర్వికులు వీటిని నిర్మించారని చెప్పారు. కానీ అవి ప్రస్తుతం ఆక్రమణలకు గురి కావడం వల్ల ఎన్నో విధాలుగా నష్టం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వం వీటిని పరిరక్షిస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేక పోతుందని విమర్శించారు. చెరువులు, కుంటలను పరిరక్షిస్తామని, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ల నిబంధనలను అమలు చేస్తామని, మూసి నదిలో నీళ్లు కొబ్బరి నీళ్ళలా తయారు చేస్తామని ప్రగల్బాలు పలికిన కెసిఆర్, కేటీఆర్ లు ఇందుకోసం జీవోలు జారీ చేసి గత పది సంవత్సరాలుగా పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుండగా ఒకరిద్దరు బాధితులను పట్టుకొని మొసలి కన్నీరు కారుస్తున్నారని, కావాలని రాద్ధాంతం చేస్తున్నారని ప్రజలు వీటిని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి మంచి పనికి అడ్డు పుల్లలు వేయడమే బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారని విజయ రమణారావు మండిపడ్డారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మిణుపల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సారి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దాన్నాయక్ దామోదర్ రావు, డిఎఫ్ఓ భాస్కర్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, స్థానిక మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి గరిగే శ్రీనివాస్, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ లీడర్లు, తహసీల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల చేతివాటంతో ఆర్జీ-3 వాహన టెండర్లలో గోల్ మాల్


**–ఆవేదన వ్యక్తం చేసిన భూ నిర్వాసితులు**

**–సీఆండ్ ఎండీకి, విజిలెన్స్ కు బాధితుల ఫిర్యాదు చేసినట్లు వెల్లడి**

రామగిరి, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి



ఆర్జీ–3 డివిజన్ అధికారుల చేతివాటంతో వాహన టెండర్లలో గోల్ మాల్ జరుగుతోందని భూనిర్వాసితులైన బాధితులు పొన్నం బాలక్రిష్ణ, మేడగోని నరెందర్ లు మంగళవారం సెంటినరీకాలనీలో విలేకరులతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా భూనిర్వాసితులకు ఉపాధి కల్పనలో భాగంగా అద్దె వాహనాలు ఏర్పాటు చేసుకునుటకు అవకాశం కల్పించింది. దీనిని పారదర్శకంగా అమలు చేసి నిర్వాసితులకు టెండర్ నిర్వహణ ద్వారా వాహనాలు పెట్టుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత స్థానిక డివిజన్ అధికారులపై ఉందన్నారు. కానీ ఆర్జీ–3 డివిజన్ పరిధిలో జీఎం సుధాకర్ రావు, పర్చేజ్ అధికారి ఈమని నాగేశ్వర్ రావులు భూనిర్వాసితుల వాహనాల టెండర్లలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని, దాంతో అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా చిత్రీకరించి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేస్తూ తద్వారా ఒక్కో వాహన టెండర్ అనర్హులకు కేటాయించే క్రమంలో సుమారు రూ. లక్ష వరకు వసూలు చేస్తూ అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగా ఎంక్వయిరీ నం. ఆర్.311700398 ద్వారా తేది: 16–02–2018 తేదీన తీసిన లక్కీ డ్రాలో తమ బంధువులు రెండు అద్దె వాహనాలకు ఎంపికయ్యారని, అట్టి డ్రా విజేతల టోకెన్ నం. 601, 626లు కాగా టెండర్ నిబంధనల ప్రకారం ఒక నిర్వాసిత కుటుంబంలో లక్కీ డ్రా ద్వారా ఎన్ని వాహనాలు పెట్టుటకు ఎంపికయినా ఒకరికి మాత్రమే అవకాశం కల్పిస్తామని, గతంలో మా కుటుంబ సభ్యులకు సంబంధించి ఇప్పటికే అద్దె వాహనాలు నడుస్తున్నందున మాకు అద్దె వాహనం పెట్టుటకు అనుమతించలేదనీ తెలిపిన సదరు అధికారులు, ఎంక్వయిరీ నం. ఆర్.312000055 ద్వారా తేది: 12–052020లో టోకెన్ నం. 229 ద్వారా విజేతగా నిలిచి వాహనం ఇప్పటి వరకు కొనసాగుతుండగా అదే కుటుంబానికి చెందిన మరో వ్యక్తికి ఎంక్వయిరీ నం. ఆర్.312400058 ద్వారా తేది: 27–05–2024 రోజున తీసిన డ్రా ద్వారా టోకెన్ నం. 128కు వాహనం నడుపుకునుటకు అవకాశం కల్పిస్తూ ఎల్ .వో జారీ చేశరన్నారు. ఇదే విషయంగా గతంలో అనేకసార్లు ఆర్జీ–3 జీఎం, పర్చేజ్ అధికారినీ కలిసి తమ తండ్రి ల్యాండ్ లూజర్ గా ఉన్నప్పటికీ వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్న అన్నదమ్ములమైన మేము వేర్వేరు కుటుంబ సభ్యులమని మాకు పెళ్లిల్లయి వేరుగా బ్రతుకుతున్నాం కాబట్టి మాకు వాహనం పెట్టుకునే అవకాశం కల్పించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నిబంధనలు అనుమతించవు అని తిరస్కరించారని తెలిపారు. ప్రస్తుతం ఆర్జీ–3 అధికారులు చేతివాటంతో పై ఎంక్వయిరీ నంబర్ ద్వారా ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు వారి తండ్రి ల్యాండ్ లూజర్ గా ఉన్న భూమిపై అవకాశం కల్పించి, అందుకు పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయి అని ఆరోపించారు. గతంలో కూడా ఇదేవిధంగా వాహనాలు కేటాయించడానికి ప్రయత్నించగా విషయం బయటకు పొక్కడంతో ఎల్ వోలు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. భూనిర్వాసిత అద్దె వాహనాల టెండర్లలో పెద్ద ఎత్తున గోల్ మాల్ జరుగుతున్న విషయం బయటకు వస్తే వాటిని రద్దు చేయడం లేదంటే యదావిధిగా అక్రమంగా టెండర్లు కొనసాగించడం జరుగుతున్నదని ఆరోపిస్తూ భూనిర్వాసిత అద్దె టెండర్లలో జరుగుతున్న అవినీతి, అధికారుల చేతివాటంపై సమగ్ర విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు చేపట్టి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని సింగరేణి సీఅండ్ ఎండీతో పాటు డైరెక్టర్ పా (చీఫ్ విజిలెన్స్ అధికారి) కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.



# న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే విధంగా పని చేస్తాను

కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి

మంగళవారం కరీంనగర్ లొ జిల్లా న్యాయస్థానంలో బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేసి వారి మద్దతును ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ నా రాజకీయ ప్రస్థానం ఇదే కరీంనగర్ కోర్టు నుండి ప్రారంభం అయిందని నాకు ఈ సమాజంలో గుర్తింపును రాజకీయంగా ప్రోత్సాహం కూడ ఈబార్ అసోసియేషన్ నాకు ఇచ్చిందని ఇప్పుడు ఎమ్మెల్సీగా కూడ ఈ బార్ సభ్యుల సహాకరం అలాగే ఉండాలని కోరుతున్నానాని వారు అన్నారు.అలాగే బాధ్యత కలిగిన పౌరునిగా ఓటు హక్కును వినియోగించుకోవడం మన ప్రాదమిక హక్కు మీరు వేసే ఓట్లు పట్టభద్రుల జీవితాలలో ఒక భరోసా కల్పిస్తుందని. 2021 నవంబర్ లోపు డిగ్రీ పూర్తి అయినా వారందరూ వచ్చే నెల అరోవ తారీకు లోపు పట్టభద్రులు ఓటరుగా నామోదు చేయించుకోవాలి ఈనియోజకవర్గ పరిధిలో అన్ని అన్ లైన్ సెంటర్లలో లేద మా కార్యాలయంల కానీ



ఓటర్ యొక్క ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు మా అఫిస్ అందజేస్తే మేమే ఆన్లైన్ లో ఎంట్రీ చేస్తామని వారు తెలియజేశారు.కానుక డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్లు గా నామోదు చేసుకోవాలని పోయినసారి నామోదు చేసుకొని ఓట్లు వేసినవారు కూడ మళ్ళీ ఈసారి కూడ నామోదు చేసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడిగా మిలో ఒకడిగా నాకు ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల, నిరుద్యోగుల, సమస్యల మీద ఒక అవగాహన కలిగిన వ్యక్తిగా వాటి పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని ఈ నాలుగు జిల్లాలకు చెందిన పట్టభద్రుల, నిరుద్యోగుల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని అన్నారు.అదేవిధంగా కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతిఒక్క పట్టభద్రుడికి దేశంలో ఎక్కడ లేనటివిధంగా కేవలం ఒక్క రూపాయకే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తాను ఎందుకంటే నిరుద్యోగులు, ప్రయివేట్ ఉపాధ్యాయులు, డిగ్రీలు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగులు లేక ఇతర ప్రయివేట్ సంస్థలలో పని చేసే వారి సమస్యలు నాకు తెలుసు చాలీచాలని జీతాలతో వారు జీవితాన్ని నెట్టుకోస్తున్నారు అలంటి వారికి వారు పనిచేసే ఏసంస్థ కూడ వారికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయించారు అలాంటి పరిస్థితిలో వారికి అరోగ్య సమస్యలు వచ్చినప్పుడు అ కుటుంబం అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అందుకే నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారందరికీ కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయించి వారికి ఒక భరోసా కల్పిస్తునాని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు సర్దార్ రవీందర్ సింగ్ కు సన్మానం చేసి న్యాయవాది సుంకె దేవకిషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ఖర్చులకు 10116/- విరాళాలం అందించారు.ఈ కార్యక్రమంలొ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలు రాజు కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి నాగరాజు, న్యాయవాదులు అనీల్, తవుటు మురళి, పురెల్ల రాములు, విక్రం, సాదవేణి వినాయ్, మిరియల్ కర్ మునిందర్, కనకం వంశి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టు యూసూఫ్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

## ..రాజన్న సిరిసిల్ల ఎస్పీని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు





సిరిసిల్ల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి

జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి, జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు,మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు రాజన్న సిరిసిల్ల సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్ కిమ్య నాయక్ లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా వారు అదనపు కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు.చేశారని తెలిపారు.యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని,అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె బాపురావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, మహబూబ్నగర్ కార్యదర్శి గోపాల్, వేములవాడ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్, కార్యదర్శి, నరేందర్, నాయకులు సురేందర్, బిక్షపతి, తోట శేఖర్, చింతల శ్రీనివాస్, షరీఫ్, సత్యం, షబ్బీర్ పాల్గొన్నారు.

# జమ్మికుంట సబ్ డివిజన్ తనుగుల సెక్షన్ లో బదిలీలు

జమ్మికుంట, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ):

జమ్మికుంట సబ్ డివిజన్ తనుగుల సెక్షన్ లో విద్యుత్ శాఖ అధికారుల బదిలీలు మంగళవారం జరిగాయి.ఏఈ తనుగుల రవీందర్ జమ్మికుంట రూరల్ నుండి ట్రాన్స్ఫర్ టు హెచ్డి మీటర్స్ కరీంనగర్, సాంబయ్య లైన్ ఇన్స్పెక్టర్ తనుగుల ట్రాన్స్ఫర్ నుండీ జమ్మికుంట టౌన్,పుల్లూరి సంపత్ కుమార్ బిజిగిరిషరీఫ్ నుండి తాడికల్ సబ్ స్టేషన్. వడిజే శ్రీనివాస్ లైన్మెన్ వావిలాల నుండీ ఎలబాక సబ్స్టేషన్. కోడెం రాజబాబు అసిస్టెంట్ లైన్మెన్ శాయంపేట నుండి జమ్మికుంట టౌన్. పింగిలి రవీందర్ జేఎల్ఎం విలాసాగర్ నుండి రాచపల్లి కి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జమ్మికుంట మండలంలో సేవలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# మంథని ఆర్డీఓ పై వేటు

రామగిరి, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి



మంథని ఆర్డీవో హనుమా నాయక్ ను గవర్నమెంట్ కి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు ఆయనపై వేటు వేసినట్లు సమాచారం. గత కొన్ని రోజుల క్రితం మంథని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున స్వామి ని సరెండర్ చేసిన కలెక్టర్, జిల్లాల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వరినైనా ఉపేక్షించేది లేదు అని మరోసారి ఆర్డీఓ సరెండర్ తో కలెక్టర్ హెచ్చరించినట్లు కనిపిస్తుంది. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్యను మంథని ఇంచార్జ్ అర్డీవోగా నియమించారు.

# సింగిల్ విండో కార్యాలయాన్ని సందర్శించిన లక్నో నాబార్డ్ అధికారులు



సుల్తానాబాద్, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి

మంగళవారం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయాన్ని సందర్శించిన లక్నో నాబార్డ్ అధికారులు సింగిల్ విండో కార్యాలయం నుండి వినియోగదారులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు సంఘం అందిస్తున్న సేవలను లక్నో నాబార్డ్ అధికారులు 30 మంది సందర్శించి సంఘము పనితీరును వినియోగదారులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్నాబార్డ్ డి డి ఎం జయప్రకాష్, బ్యాంక్ డిప్యూటీ జెనరల్ మేనేజర్ బ్రహ్మానందరావు, రిశోర్స్ పర్సన్ సత్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ యన్. వెంకటేశ్వర్లు, బ్యాంక్ మేనేజర్ కె. శశిధర్ రావు, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

సిరిసిల్ల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి

భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. అతని పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నై లోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు.శాస్త్రవేత్త మాజీ రాష్ట్రపతి భారతదేశ అత్యున్నత పురస్కార భారత రత్న అబ్దుల్ కలాం జీవన ప్రస్థానం అందరికి స్ఫూర్తిదాయకం. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆడెపు రవీందర్ మున్సిపల్ మాజీ చైర్మన్ హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆడెపు రవీందర్ చేతుల మీదుగా పేపర్ బాయ్స్ కి దాదాపు 30 మందికి బుక్కులు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఆడెపు రవీందర్ మాట్లాడుతూ. అబ్దుల్ కలాం ఎంతో స్ఫూర్తిదాయకమని పేదరికంలో జన్మించి పేపర్ వేసుకుంటూ చదువుకొని సైంటిస్ట్ అయ్యాడని రాష్ట్రపతి పదవి కూడా స్వీకరించిన మహోన్నతమైన వ్యక్తి దేశానికి ఆదర్శం అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం, కోశాధికారి బొద్దుల బాలకృష్ణ, గౌరవ సలహాదారులు బైరి దేవదాస్, కార్యవర్గ సభ్యులు రాగుల వేణుగోపాల, వెంగళ శ్రీకాంత్, ఏల్లే శ్రీనివాస్, చిట్యాల శ్రీహరి, నునుగొండ రవీందర్ రెడ్డి, పేపర్ బాయ్స్ పాల్గొన్నారు.



# జర్నలిస్టు యూసుఫ్ ను వెంటనే విడుదల చేయాలి

## జైల్లో జర్నలిస్టు యూసుఫ్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



*జమ్మికుంట, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి*

జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టడం అన్యాయమని, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతిరెడ్డి, బాపురావు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు కరీంనగర్ జిల్లా జైల్లో ఉన్న జర్నలిస్టు యూసుఫ్ ను కలిసారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన విషయాలను జర్నలిస్టు యూసుఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఇతరుల కేసులో తనను ఇరికించారని, తాను ఏ తప్పు చేయలేదని, పోలీసులు కావాలని తనపై తప్పుడు కేసు పెట్టారని జర్నలిస్టు యూసుఫ్ చెప్పారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీసులు ఇటీవల తమ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని, అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# హుజురాబాద్ లో ఇరువురు ప్రముఖులను కల్సిన ఆల్ఫోర్స్ అధినేత



*హుజురాబాద్, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి*

అల్ఫోర్స్ విద్యసంస్థల అధినేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హుజురాబాద్ పట్టణంలో మంగళవారం జన సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ముక్కెర రాజు దంపతులను, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామిని మర్యాదపూర్వ కంగా కలిశారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని ఆయన వారిని కోరారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డిని వారు శాలువాతో సత్కరించారు.

# దళిత బంధు రెండవ విడత నిధుల జాప్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హస్తం

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుట్రలకు దళితులు బలి

### కాంగ్రెస్ పార్టీ దళితులకు అన్యాయం చేయదు

### టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జి

*జమ్మికుంట, అక్టోబర్15 ప్రజా జ్యోతి*



హుజురాబాద్ నియోజకవర్గంలో ని దళితులకు దళిత బంధు నిధులు అపడం వెనుక బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పెద్దకుట్రదాగి ఉందని, ఈ విషయాన్నిపసిగట్టడంలో మా దళితులు వైఫల్యం చెందామని మా కంచంలో అన్నం పెట్టినట్టు పెట్టి గుంజుకున్నారని దళిత కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ ఆవేదన వ్యక్తం చేశారు...హుజురాబాద్ పట్టణంలో నియోజవర్గానికి చెందిన దళిత బంధు రాని బాధితులు, దళితులు తిప్పారపు సంపత్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా తిప్పారపు సంపత్ మాట్లాడుతూ దళిత బంధు రెండో విడత విషయంలో అకౌంట్ లో ఉన్న డబ్బులు విడుదల చేయకపోవడంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హస్తం ఉందని, బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ఒక రెండు నెలల్లో పూర్తి చేయవలసింది పోయి రెండు సంవత్సరాలు నాన్చి ఎన్నికల సాకుతో కౌశిక్ రెడ్డి దళితుల నోటికాడి బుక్కను లాగేసాడని రానున్న రోజుల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి దళితులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.. దళిత బంధు అకౌంట్లో ఉన్న డబ్బులు విడుదల చేయడం కోసం మా కాంగ్రెస్ పార్టీ పై ఒత్తిడి తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ నాయకత్వంలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కారించే దిశగా తీసుకువెళ్తామని, డబ్బులు ప్రతి దళిత కుటుంబం కు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు..అలా పరిష్కారం కానీ ఎడల దళిత జాతి కోసం నిరాహార దీక్షలతో పాటు పోరాటం చేయడానికి వెనకాడ బొమ్మని దళిత జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉండనని దళిత బంధు రెండవ విడత నిధులు విడుదల అయ్యేంత వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడంతో పాటు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు..ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు బోయిని రాజకుమార్, మాజీ సర్పంచ్ సరిగోమ్ముల అరుణ - సదానందం, మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ మాజీ సర్పంచ్ రేణుకుంట్ల రవీందర్, మైస మేషేక్, సతీష్ మహేష్ రాజేందర్, విజేందర్, రామ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే భవిష్యత్తుకు వారధులు - కలెక్టర్ పమేలా సత్పతి











*హుజురాబాద్, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి*

విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగడానికి పరిశుభ్రంగా ఉండాలని, చేతుల శుభ్రత వల్ల చాలా వ్యాధులను అరికట్టవచ్చని, అందుకే అందరూ వ్యక్తిగత శుభ్రత పాటించి, ఆరోగ్యంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. హుజురాబాద్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ చెల్పూర్ లో యూనిసెఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు తనకు ప్రభుత్వం అందజేసిన యూనిఫాం, షూస్ ధరించి, సమయానికి పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. "పీఎంశ్రీ" క్రింద ఎంపికైన ఈ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని. దానికి తోడు మంచి నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, మనోధైర్యాన్ని ఇస్తూ, కార్పోరేట్ స్కూల్ పిల్లలకు దీటుగా ఎదగడానికి అవకాశం ఉందని ఉద్ఘటించారు. విద్య ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చని. అందుకే మంచి విద్య, క్రమశిక్షణ అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధులు కాశీనాథ్, ఫణీంద్ర, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడీవో సునీత, హెడ్ మిసెస్ అనురాధ, యూనిసెఫ్ జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, మండల్ పరిషత్ అధికారి సతీష్, రమేష్, వేణు, ఏపీఎం తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిఎఫ్ లు కళ్యాణి, రవీందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఈ నెల 17న వరంగల్ లో జరగబోయే మహాధర్నాను విజయవంతం చేయండి

### స్టేట్స్ జాయింట్ సెక్రెటరీ – ఊట్ల ప్రభుదాస్



*వీణవంక, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి*

తెలంగాణ ట్రాన్స్కో ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ కోసం ఈ నెల 17న వరంగల్లో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఊట్ల ప్రభుదాస్ ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ఆర్టిజన్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై, మహాధర్నాను విజయవంతం చేయాలని, ప్రభు త్వం వెంటనే స్పందించి ఆర్టిజన్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు.